

# పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి


- చారిత్రిక ఆనవాళ్లు ప్రతిబింబించేలా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- యాత్రికులను ఆకర్షించేలా పాలేరు లేక్ పార్క్ వద్ద పనులు చేపట్టాలి
- పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లా అభివృద్ధికి చర్యలు
- పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 04:** జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను చరిత్ర ప్రతిబింబించేలా అభివృద్ధి చేయాలని, ఆ దిశగా అధికారులు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించారు. నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు పార్క్, ఖమ్మం ఖిల్లా వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్ వివరాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ చారిత్రాత్మక ప్రాంతాల వద్ద సిమెంట్ కట్టడాలను తగ్గించాలని, అక్కడ చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో మన చరిత్ర ప్రతిబింబించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చారిత్రక ప్రాంతాల సందర్శకులకు మన చరిత్ర తెలిసే విధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అన్నారు. బౌద్ధ స్తూపం వద్ద ఓపెన్ ఎయిర్ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని, అక్కడ వాకింగ్ పార్క్ ఏరియా అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. రాతి శిల్పాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు అధికంగా పర్యాటకులు వచ్చే విధంగా జాతీయ రహదారులలో, ముఖ్యమైన కూడలీల వద్ద సమాచార బోర్డులు, పర్యాటక ప్రాంతాలకు దారి చూపించే సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. మన చరిత్ర తెలిసే విధంగా చారిత్రాత్మక ప్రాంతాల వద్ద బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్ బ్లాకులు, వసతుల కల్పన చేయాలన్నారు. ప్రపంచంలోని ఎథెన్స్ లోని పార్థినన్, ఈజిప్టు కర్నాక్ టెంపుల్ వద్ద అక్కడి చరిత్ర తెలిసే విధంగా అద్భుతంగా ఏర్పాట్లు చేశారని, అదేవిధంగా మన జిల్లాలోని చారిత్రక ప్రాంతాలలో కూడా ప్రజలకు సులువుగా చరిత్ర అర్థమయ్యే విధంగా ఏర్పాట్లు చేయుటకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాలేరు లేక్ పార్కు వద్ద ఉన్న పాత నిర్మాణాలకు కావాల్సిన మరమ్మత్తులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సందర్శన ప్రాంతాలుగా తీర్చి దిద్ది, చక్కటి ప్రాంతం సందర్శించిన అనుభూతి కలిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు పార్క్ వద్ద అవసరమైన టాయిలెట్ బ్లాక్, టికెట్ కౌంటర్, ముఖ్యమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సందర్శకుల బోటింగ్ కు చర్యలు చేపట్టాలని, కాటేజీ ల నిర్మాణానికి ప్రణాళిక చేయాలని తెలిపారు. ఖమ్మం ఖిల్లా వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాత్రికేయులు, ఉద్యోగులు, జిల్లాలోని ఇతర ప్రముఖులు పలుమార్లు ఖమ్మం ఖిల్లాను సందర్శించేలా కార్యక్రమాలు రూపొందించాలని, పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లాను అభివృద్ధి చేసేందుకు అక్కడ నాలుగు నుండి ఐదు వ్యూ పాయింట్ లను అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖిల్లా చుట్టూ ఫెన్సింగ్ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోప్ వే నిర్మాణానికి సమస్యల పరిష్కారం త్వరితగతిన చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఆర్కిటెక్చర్ వి. సత్య శ్రీనివాస్, సీనియర్ ఇంజనీర్ వెంకటేష్, టూరిజం శాఖ డిఇ లు ఎన్. రామకృష్ణ, ఎం. వి. శ్రీధర్, పురవాస్తు శాఖ ఏడి లు బి. మల్లు నాయక్, ఎన్. నర్సింగ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# నవభూమి

## జిల్లా అనుబంధం

05 ఫిబ్రవరి,2025 బుధవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


# బాలల రక్షణకే బాల రక్షా భవన్

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం ఫిబ్రవరి 4 నవభూమి ప్రతినిధి:** బాలల రక్షణకే బాల రక్షా భవన్ ను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాల రక్ష భవన్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాల రక్షా భవన్ లోని అన్ని గదులను పరిశీలించారు. బాలల రక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బాల రక్షా భవన్ లో కావలసిన వస్తువులు, కార్యాలయం కు అవసరమైన కంప్యూటర్లు, ఇతర సామాగ్రి ఏర్పాటుకు నివేదికలు అందజేయాలని మహిళా,శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలత లేని నాను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాల రక్షాభవన్ లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయమండలి, ప్రత్యేక బాలల పోలీసు విభాగం, జాతీయ బాల కార్మిక నిర్మూలనా పథకం, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ మరియు చైల్డ్ లైన్ అన్నీ కలిపి ఒకే చోట అందుబాటులో ఉంటాయన్నారు. బాలల రక్షణకు సంబంధించిన అన్ని అంశాలు సంబంధిత శాఖల అధికారులుసమన్వయంతో పరిష్కరించాలని పేర్కొన్నారు. బాలల సంరక్షణ అందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ భారతీయ రాణి, డి సి డి వో హరికుమారి, సిడబ్ల్యుసి సభ్యులు సుమిత్రాదేవి, షాదిక్ పాషా, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

- కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం ఫిబ్రవరి 4 నవభూమి ప్రతినిధి:** వేసవి లో తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. రానున్న వేసవిలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా పది రోజుల ప్రత్యేక కార్యచరణ ద్వారా త్రాగునీటి సరఫరా లో సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ ను ప్రత్యేక డ్రైవ్‌పై మండల స్థాయి సమావేశాలను నిర్వహించి, రోజు వారీ షెడ్యూల్‌ను రూపొందించి మండల బృందాలను ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు.మండల స్థాయిలో ఎంపీడీవో, మిషన్ భగీరథ ఏఈ, పంచాయతీ సెక్రెటరీ లు కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి ఎక్కడైతే త్రాగునీటి సరఫరాలో సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి వెంటనే పరిష్కరించి తద్వారా వేసవిలో త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్నారు . అన్ని మరమ్మత్తులు మరియు సమస్యలను పరిష్కరించి రానున్న వేసవిలో త్రాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు తమ గ్రామాలలో త్రాగు నీటి సమస్య లను టోల్ ఫ్రీ నంబర్ 18005994007 ద్వారా తెలియపరచడం ద్వారా పరిష్కరింపబడతాయని కలెక్టర్ తెలిపారు.


## మహిళ ప్రాంగణం 2

విద్యార్థినులకు ప్రత్యేక అభినందనలు

## కమ్మ మహాజన సంఘ ఎన్నికలకు నామినేషన్లు



**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 4:** కమ్మ మహాజన సంఘం ఎన్నికలకు మంగళవారం నామినేషన్ల ప్రక్రియ స్వర్ణ భారతి కమ్మ వారి కల్యాణ మండపంలో జరిగింది. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సాగింది. సంఘ పెద్దల ఆధ్వర్యంలో నియమించబడిన కమ్మ మహా జన సంఘం కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు గత వారం రోజులుగా సంఘ సభ్యులతో మాట్లాడి కార్యావర్గాన్ని ఏకగ్రీవం చేసేందుకు ప్రయత్నించారు. నామినేషన్ లు వేసిన వారిలో ప్రెసిడెంట్ కు కొల్లు రఘు సత్యనారాయణ వైస్ ప్రెసిడెంట్ గా కర్ణాటి రమాదేవి జనరల్ సెక్రెటరీ చావా రాము, జాయింట్ సెక్రెటరీ వజ్జా శ్రీనివాసరావు, ట్రెజరర్ గా తుళ్లూరి నిర్మలతో పాటు ఈసీ మెంబర్స్ గా తుమ్మలపల్లి నాగేశ్వరావు, మోత్కూరు సత్యం, మేదరమెట్ల స్వరూప రాణి, నంబూరి ప్రసాద్, డాక్టర్ పోతేనేని భూమేశ్వర్, నల్లమల ఆనంద్, కోలేటి నవీన్, కోఆప్షన్ మెంబర్స్ గా ఇద్దరు తాళ్లూరి మురళి కృష్ణ, బండి రవికుమార్ లు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల కార్యక్రమానికి సంఘం ప్రాథమిక సభ్యులు భారీగా హాజరు అయ్యారు. కేవలం ఒక సెట్ నామినేషన్ మాత్రమే పడటంతో ఈ ఎన్నిక ఏకగ్రీవం అయినట్లే. ఎన్నికల అధికారిగా ప్రముఖ న్యాయవాది నల్లమల నవీన్ చైతన్య, సహాయ ఎన్నికల అధికారిగా మాజీ ఎంఆర్వో ఎం సుబ్బయ్య వ్యవహారించారు.

## బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి



**ములకలపల్లి ఫిబ్రవరి 4 నవభూమి:** బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని దేశ వ్యాప్తంగా నేడు జరుగు నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. మోడీ కార్పరేట్ విధానం వలన దేశంలో కార్మిక కర్షకులు తీవ్రంగా ఇబ్బందులు గురు అవుతున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ అన్నారు. మంగళవారం ములకలపల్లి లో సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీల సంయుక్త సమావేశంలో లెఫ్ట్ పార్టీ నాయకులు ఎండీ యూసుఫ్, పోతుగంటి లక్ష్మణ్, ఊకంటి రవి తో కలిసి ప్రసాద్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 10 ఏళ్ల కాలంలో కార్పరేట్ శక్తులను ప్రోత్సాహం కల్పిస్తూ రైతు లకు అన్యాయం చేస్తూ చట్టాలను మార్చుతూ మార్కెట్ సఫోర్ట్ ప్రైస్ ఇవ్వకుండా నడ్డి విరుస్తున్నారు అని అన్నారు,రైతులకు ఒక్క రూపాయి అప్పు మాఫీ చేయని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేస్తూ ఆదాని అంబానీలకు మోడీ ప్రభుత్వం ఊడిగం చేస్తుంది అని అన్నారు.కార్మిక చట్టాలు మార్పులు చేసి బహుళజాతి కంపెనీలలో కార్మికులశ్రమను దోచుకుంటుందని ఆరోపించారు.తక్షణమే మోడీ తెచ్చిన నల్ల చట్టాలను కార్మికులకు,రైతులకు మేలు చేసేలా చట్టాలను మార్పు చెయ్యాలి అని కోరుతూ నేడు జరుగు నిరశన కార్యక్రమం లో లెఫ్ట్ అనుబంధం ప్రజా సంఘాలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో లెఫ్ట్ నాయకులు కోర్సా రామకృష్ణ, గౌరీ నాగేశ్వరరావు, నిమ్మల మధు,నకిరికంటి నాగేశ్వరావు,మాలోత్ రవీందర్,హర్నాద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాల తోవ 7వ వార్షికోత్సవం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

- ఈనెల 9న ఖమ్మం జడ్పీ మీటింగ్ హాల్లో వేడుకలు
- ముగ్గురు కథా రచయితలకు అక్షరాల తోవ పురస్కారం



**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 4:** ఈ నెల 9న ఖమ్మంలోని జెడ్పీ మీటింగ్ హాల్ లో ఉదయం 10 గంటలకు జరుగనున్న సుప్రసిద్ధ సాహితీ సంస్థ అక్షరాల తోవ ఏడో వార్షికోత్సవం వాల్‌పోస్టర్‌ను ఖమ్మంలోని న్యూఇరా స్కూల్ ప్రాంగణంలో ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, విద్యావేత్త, సామాజిక విశ్లేషకులు ఐ.వి రమణారావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో అక్షరాల తోవ సాహిత్య సంస్థ చేస్తున్న సేవ ఎనలేనిదన్నారు. వర్ధమాన, ఔత్సాహిక కవులను ప్రోత్సహించడం, బాలసాహిత్యాన్ని ప్రోత్సహించేలా పాఠశాలల్లో సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. 7వ వార్షికోత్సవం సభ విజయవంతం కావాలని అభిలాషించారు. అనంతరం అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ మాట్లాడుతూ 9న జరిగే వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల, కవితల పోటీల్లో గెలుపొందిన వారి కథలు, కవితలతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా అందజేసే అక్షరాల తోవ పురస్కారాన్ని కథల పోటీల్లో విజేతలుగా నిలిచిన ముగ్గురికి అందజేయనున్నట్లు తెలిపారు. సాహితీ ప్రియులు, పోషకులు, కవులు, రచయితలు, కళాకారులు పాల్గొని వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు

## మహిళ ప్రాంగణం విద్యార్థినులకు ప్రత్యేక అభినందనలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు విద్యార్థినులు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్‌ను కలిసిన మహిళా ప్రాంగణం విద్యార్థినులు







**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 4:** ఎం.పి.హెచ్.డబ్ల్యూ. ఫలితాలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన మహిళా ప్రాంగణ విద్యార్థినులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షా ఫలితాల విడుదల నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులను సాధించిన ఖమ్మం మహిళా ప్రాంగణ విద్యార్థినులు మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో ఫస్ట్ ఇయర్ మొదటి పది ర్యాంకులలో 1,6,8,10 స్టేట్ ర్యాంకులు, రెండవ సంవత్సరం సంబంధించి రాష్ట్ర స్థాయిలో స్టేట్ 2 నుంచి 12 ర్యాంకులను, అలాగే జిల్లా స్థాయిలో మొదటి పది ర్యాంకులను మొదటి, రెండవ సంవత్సరం ఖమ్మం మహిళా ప్రాంగణం విద్యార్థినులకు వచ్చాయని మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థినులు జీవితంలో మరింత ఉన్నత స్థానానికి ఎదగడం లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. మనం చదివిన కోర్సుల ద్వారా ఏ పోటీ పరీక్షలకు హాజరు కావచ్చు, ఏ రంగాలలో ఎదగవచ్చు విద్యార్థినులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు ఇతర ఉద్యోగ అవకాశాలను సైతం విద్యార్థినులు పరిశీలించి వాటిని చేపట్టేందుకు ముందుకు రావాలని అన్నారు. మన చదువుకు ఎటువంటి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి తెలుసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. లభించిన ఉద్యోగాన్ని చేస్తూనే సాయంత్రం కొంత సమయం అదనపు కోర్సులు చదివి జీవితంలో మరింత ఎదిగేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు సాయంత్రం కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, ఆ దిశగా విద్యార్థినులకు అవసరమైన సదుపాయాలను సిబ్బంది కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో మొదటి, 6వ, 8వ, 10వ ర్యాంకు విద్యార్థినిలు జె.పావని, ఎం.శ్రావణి, డి.సంధ్యావిక, బి.కల్పన లను, అలాగే రెండవ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు నుండి 10వ ర్యాంకు పొందిన విద్యార్థినులు మనీలా, ప్రమీల రాణి, బి.రచన, పి.శాంతి ప్రియ, బి.శిరీష, బి.ఇందు, జె. ఎస్తేరు, డి.సాయి కుమారి, ఆర్. శైలజ లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, నాగసరస్వతి, స్పందన, హిమబిందు, మల్లిక, విజయ్ కుమార్, సుకన్య, మౌనిక, లాలయ్య, దుర్గా రావు, విద్యార్థినులు, తదితరులు ఉన్నారు.



# నేషనల్ కరాటే చాంపియన్ షిప్ పోటీలలో, ఛాంపియన్ షిప్ ట్రోఫీ గెలిచిన రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులు





**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 4:** ఖమ్మం స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులు నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ ఫోటీలలో అండర్%-%14 బాలుర కటా విభాగంలో కె.ధనుష్ బంగారు పతకాన్ని మరియు అండర్%-%14 స్పారింగ్(కుమిటో) విభాగంలో పి.రామ్‌ప్రసాద్ రజత పతకాన్ని సాధించి రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులు జాతీయస్థాయిలో తమ కరాటే నైపుణ్యాలను ప్రదర్శించి తిరుగులేని శక్తిగా నిలిచి వారి అత్యుత్తమ ప్రదర్శనతో ఛాంపియన్‌షిప్ ట్రోఫిని కూడా కైవసం చేసుకొని ప్రముఖుల అభినందనలు పొందడం జరిగింది. పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్స్ కె.శ్రీధర్‌రావు, కృష్ణవేణి ట్రోఫి మరియు పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించి ఆశీర్వదించారు, 14 సంవత్సరాల వయస్సులోనే కరాటేలో నేషనల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫిని గెలుచుకోవటం గొప్ప విషయం అంటూ తమ పాఠశాలలో ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత ప్రణాళికలను అమలుపరుస్తున్నందున అన్ని రంగాలలో విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెంది అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు

# ఖమ్మం డీసీఎంఎస్ ద్వారా 4.13 లక్షల క్వింటాళ్ళ ధాన్యం కొనుగోళ్ళు

## రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ ఫిబ్రవరి 4 నవభూమి ప్రతినిధి:** ఉమ్మడి ఖమ్మం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ద్వారా 2024-2025 వానాకాలం వరి ధాన్యం 4.13 లక్షల క్వింటాళ్ళకి గాను 116.49 కోట్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో మంగళవారం కొత్వాల ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించారు. ఖమ్మం జిల్లాలోని 29 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 3.18 లక్షల క్వింటాళ్ళకు గాను 89.71 కోట్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. భద్రాద్రి జిల్లాలోని 11 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 94,960 క్వింటాళ్ళకు గాను 26.78 కోట్లు ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఈ సీజన్‌లో మొత్తం సన్న, దొడ్డు రకాల వరి ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకున్నామన్నారు. భద్రాద్రి జిల్లాలో ఈ సీజన్ నుండే ధాన్యం కొనుగోళ్ళు చేశామని, రాబోయే సీజన్‌లో కొనుగోలు కేంద్రాలను మరింత విస్తరిస్తామని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్వాలతో పాటు డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ కె సందీప్ పాల్గొన్నారు.



# జమలాపురం ఆలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు





**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 3:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రథసప్తమి సందర్భంగా మంగళవారం ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ అర్చకులు రాజీవ్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా రథసప్తమి వేడుకలను నిర్వ హించారు.ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సూర్యరథము చిత్రపటంను ఏర్పాటుచేసి అర్చకులు స్వయంగా పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన సమర్పించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాఘ మాసంలో శు క్ల పక్షం సప్తమి తిథి రోజున రథసప్తమి పండుగను జరుపు కుంటామని తెలిపారు.భూమిపై జీవరా శులు సుభిక్షంగా మనగలుగుతున్నారంటే అందుకు కారణం సూర్యుడే అని,ఈ కారణంగానే సూర్యుడిని కనిపించే దేవుడు అని అంటారన్నారు.హిందూ సంప్రదాయం ప్రకారం సూర్యాధనకు ఎంతో విశిష్టత ఉందని ముఖ్యంగా భక్తులు సూర్య జయంతి రోజు సూర్యుడిని ఎక్కువగా పూజిస్తారని తెలిపారు.మాఘమాస శుక్లపక్షం సప్తమి తిథినాడు ఈ పర్వదినం వస్తుందని దీన్నే రథసప్తమి అని కూడా అంటారని అన్నారు.సూర్యుడు ఏడు గుర్రాలరథంపై దక్షిణాయనం ముగించి పూర్వోత్తర దిశగా ప్రయాణం సాగిస్తుందని భక్తులు విశ్వసిస్తారు.అది ఈ రోజు నుంచే ప్రారంభమవు తుందని,మాఘ సప్తమి నుంచి రానున్న ఆరు మాసాలు ఉత్తరాయణ పుణ్యకాలంగా పరిగణిస్తారని తెలిపారు.

**ఏడు గుర్రాలు ఎందుకంటే**

సూర్యుడు ఏడు గుర్రాలు ఏడు వారాలకు సంకేతాలు.ఈ ఏడు గుర్రాలను వేదఛంద స్సులు అని అంటారని గాయత్రి,త్రిష్టుప్, జగతి అనుష్టుప్,పంక్తి,బృహతి,ఉష్ణిక్ అనే ఏడు గుర్రాల రథంపై సూర్యుడు స్వారీ చేస్తాడని అన్నారు.మేషం నుంచి మీనం వరకు ఉన్న పన్నెండు రాశుల్లో ప్రయాణి స్తారు.ఈ 12 రాశులను పూర్తి చేయడానికి సూర్యరథానికి ఏడాది సమయం పడుతుందని సూర్య జయంతి అంటే సూర్యుడి పుట్టినరోజు కాదని రథాన్నెక్కి సూర్యుడు సాగించే ప్రయాణం ఈ రోజు నుంచి మొదలవు తుందన్నారు.ద్వాదశ రాశులలో సంచారంవిశ్వం ఒక వృత్తంలా భావిస్తే దానికి 360 డిగ్రీలు ఉంటాయని గణితశాస్త్రం చెబుతోందని సూర్యుడు రోజుకు ఒక డిగ్రీ చొప్పున సంచరిస్తూ 360 రోజులలో ఈ వృత్తాన్ని పూర్తి చేస్తాడని అంటే ఒక సంవత్సరం.అందుకే జ్యోతిష్కులు ఈ సృష్టి చక్రాన్ని 12 రాశులుగా విభజించి,ఒక్కొక్క రాశిని 30 డిగ్రీలుగా విభజించారు.సూర్యుడు ఒక్కొక్క రాశిలో సంచరించే కాలాన్ని ఒక మాసంగా పరిగణించారు.మనకు కనిపించే సూర్యుడు ఒక్కడే అయినా, విశ్వంలో ఇంకా 11 మంది సూర్యులు ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారని,మన భారతీయులు వేదకాలంలోనే ఈ ద్వాదశ ఆదిత్యులను కనుగొన్నారు.వారే మిత్ర, రవి,సూర్య,భగ,పూష,హిరణ్యగర్భ, మరీచి,ఆదిత్య,సవిత,అర్క,భాస్కరులు. వీరే ద్వాదశామాసాలకూ ఆధిదేవతలు. వీటి కారణంగానే 12 రాశులు ఏర్పడ్డా యని అన్నారు.సూర్యుడు ఒక్కొక్క మాసంలో ఒక్కొక్క రాశిలో సంచరిస్తాడని తెలిపారు.ఉత్తర దిశలో ప్రయాణం. మాఘమాసంలో "అర్క"నామంతో సంచరిస్తాడు.మాఘ అంటే పాపం లేనిది అని అర్థం.పుణ్యాన్ని ప్రసాదించే మాసం కాబట్టి ఈ మాసాన్ని మాఘ మాసం అన్నారన్నారు.శత్రుబాధలు తొలగి పోవ డానికి అన్ని ప్రాణులకు సూర్యుడే ఆత్మ కాబట్టి సూర్యోపాసన చేస్తే రుణ,రోగ,శత్రు బాధలు తొలుగుతాయని తెలిపారు. సూర్యారాధన చేసేవాడు పుష్పవంతుడు, సంతానవంతుడు,పశు సంపద సమృద్ధి వంతుడు అవుతాడని అన్నారు.సూర్య కాంతిలోని కిరణాల ప్రభావం వల్లే శరీరానికి సహజసిద్ధంగా విటమిన్ 'డి' లభిస్తుంది.సూర్య కిరణాలు శరీరంపై తప్పక ప్రసరించాలి.అందుకే వైదిక వాఙ్మయం,సంధ్యావందనం,సూర్యనమస్కారాలు,అర్ఘ్యప్రధానం మొదలైన ప్రక్రియల్ని ప్రవేశపెట్టరని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,ఈవో కొత్తూరు జగన్ మోహన్ రావు దంపతులు,ప్రధాన అర్చ కులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,రాజీవ శర్మ దంపతులు,వేద పండితులు,సిబ్బంది, భక్తులు,కోలాట బృంద సభ్యులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట కాంప్లెక్స్ పాఠశాలల్లో బాల మేళా ప్రారంభం





**అశ్వారావుపేట రూరల్ ఫిబ్రవరి 4 నవభూమి:** అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో నిర్వహిస్తున్న బాల మేళా-2025 నేటి నుండి ప్రారంభం అయింది. స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి పి ప్రసాదరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పి హరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్ర పునాది కార్యక్రమం ద్వారా విద్యార్థులు నేర్చుకున్న అంశాలను ప్రదర్శించేందుకు జిల్లావ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ర్పాటు చేసిన వినూత్న కార్యక్రమం బాల్ మేళా అని దీని ద్వారా విద్యార్థులు సామర్థ్యాలను మేరకు సాధించగలిగాడనేది అంచనా వేయవచ్చునని గణితం భాషా సామర్థ్యాలను ఇక్కడ సామూహికంగా ప్రదర్శిస్తారని విద్యార్థులకు ఇది ఆటవిడుపుగానే గాక వారి ప్రతిభాప్రదర్శనకు కేంద్రంగా ఉంటుంది అని అన్నారు. నేటి నుండి 11వ తేదీ వరకు కాంప్లెక్సులోని వివిధ ప్రాథమిక పాఠశాలల్లో ఈ బాల మేళా నిర్వహించనున్నామని తెలిపారు. ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. పాఠశాల స్థాయిలో ఎంపికైన విద్యార్థులతో కాంప్లక్సుస్థాయి బాల్ మేళా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్సు సి.ఆర్.పి ప్రభాకరాచార్యులు, కార్యదర్శి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీలావతి, సహోపాధ్యాయురాలు శారద విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ పండగ చేసుకుంటే కాంగ్రెస్‌కు కడుపుబ్బింది..!

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ప్రజలు అందరూ బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తూ పండుగ చేసుకుంటూ ఉంటే ఇది చూసి కాంగ్రెస్ పార్టీకి కడుపు ఉబ్బిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్ నగర్ బిజెపి సీనియర్ నాయకులు అందే బాబయ్య విమర్శించారు. మంగళవారం షాద్ నగర్ పట్టణ ముఖ్య కూడలిలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

# రైతులు విద్యుత్ కెపాసిటర్లు అమర్చుకోవాలి



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 4:** విద్యుత్ సరఫరా లో హెచ్చు, తగ్గుల నివారణకు రైతులు తమ పంపు సెట్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని ట్రాన్స్ కో డివిజనల్ ఇంజనీర్ విజయ్ రైతులకు సూచించారు. గార్ల మండలం పోచారం గ్రామంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆయన మాట్లాడుతూ గృహ వినియోగదారులందరు విధిగా ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వం 200 యూనిట్ల విద్యుత్ ను అందిస్తుందున విద్యుత్ మీటర్లు లేని వారంత మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఏఈ మహేందర్ బాబు, సబ్ ఇంజనీర్ మధు, లైన్ ఇన్స్పెక్టర్ నర్సయ్య, లైన్ మెల్లు సమద్, సతీష్, సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు

# క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 4:** సమ్మక్క - సారలమ్మ జాతర ను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రీడా పోటీల్లో పాల్గొంటున్న గార్ల మండలం సీతంపేట క్రీడా కారులకు మంగళవారం వడ్లమూడి దుర్గా ప్రసాద్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో భూక్యా బాబులాల్, షేక్ యాకుబ్ పాష అందించిన జెర్సీలను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుండా వెంకట్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువత మధ్య స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని, క్రీడాకారులు పోటీల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సురేష్, మాలోతు భాస్కర్, ఏసుమల్ల రాజశేఖర్, బోడా శ్రీ కాంత్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో బిఆర్ఎస్‌కు పెరుగుతున్న ఆదరణ చూసే అక్రమ అరెస్టులు

### పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్



**గుండాల ఫిబ్రవరి 4 నవభూమి:** రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసే నాయకులను అక్రమారస్తులు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్ అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్నారని ముందస్తు అరెస్టులు చేశారని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ఏ ఎన్నికలొచ్చినా ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి తిరుకొల్లూరి రాము, గడ్డం వీరన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నిట్ట రాములు, యువజన విభాగం నాయకులు గంగాధరి ప్రమోద్ ఉన్నారు

# పాల్వంచలో ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ వార్షిక పూజలు

■ పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల





**పాల్వంచ ఫిబ్రవరి 4 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండలం పరిధి లోని లక్ష్మీదేవిపల్లి లోగల శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం 11 వ వార్షికోత్సవ పూజలను ఘనంగా నిర్వహించారు. దేవాలయం అర్చకులు బ్రహ్మశ్రీ పెద్దోజు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం పతాకావిష్కరణ, ఉత్సవమూర్తులకు అభిషేకాలు, మహాగణపతి పూజ, మండపారాధన, మూలమంత్రాలతో హెూమము, ఉత్సవమూర్తుల పల్లకీసేవ, మహానైవేద్యం వంటి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు.

**వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నూతన కమిటీని సన్మానించిన కొత్వాల**

ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన దేవాలయ నూతన కమిటీని కొత్వాల అభినందించారు. శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయం ధర్మకర్త కాపర్తి వెంకటాచారి, అధ్యక్షులు నాంపల్లి వేణుగోపాలాచారి, ప్రధాన కార్యదర్శి మోతుకూరి రవీంద్రాచారి, కోశాధికారి జుజ్జురి ప్రభాకరాచారి, మొగులోజు సీతారామాచారి, చింతోజు బ్రహ్మనాథ్, మోతుకూరి రవీంద్రాచారి, ఎం సీతారామాచారి, కాసర్ల రామారావు, డి వెంకటాచారి, ఎస్ తిరుమలాచారి, బ్రహ్మారావు, మసనం శ్రీనివాసరావు, శ్రీపాద సత్యనారాయణ, పి మధు, బి తిరుపత్, ఎం బాబు, జోగేశ్వరాచారి, జె మోహనకృష్ణ, ఎస్ పద్మ, ఎస్ లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు దారా చిరంజీవి, వాసుమల్ల సుందర్ రావు, గంధం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**ఏనుకూరు,నవభూమి,ఫిబ్రవరి 4:** ఆదాయపన్ను పన్నెండు లక్షల రూపాయల వరకు పన్ను మినహాయింపు ఇచ్చినందుకు కృతజ్ఞతగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోవూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏనుకూర్ మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నెండు లక్షల రూపాయల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇవ్వడం మధ్యతరగతి ప్రజలకు ఉద్యోగులకు మేలు చేసినట్లయిందని ఆయన తెలిపారు. ఈ బడ్జెట్ మూలంగా మధ్యతరగతి ప్రజల లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని ఆయన అన్నారు. కేంద్ర బడ్జెట్ పై కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలపడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లవుతుందని ఆయన విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో అన్ని రాష్ట్రాల ప్రజలకు మేలు కలిగే పథకాలను రూపొందించడం జరిగిందని ప్రజలలో బడ్జెట్ పై కేంద్ర ప్రభుత్వం పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు దేవిశెట్టి వెంకట కృష్ణారావు, వాజినేపల్లి ధరగయ్య, మండల సీనియర్ నాయకులు మోరెబోయిన కృష్ణ, ఈసం రమేష్, పెదముక్కుల నర్సింహారావు, బాణోత్ కిషన్, ఏర్పుల బిక్షం, ముచ్చింతల గురవయ్య తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం మహాజన సంఘం నామినేషన్ల ప్రక్రియ పూర్తి

■ ఒక్క సెట్ నామినేషన్‌తో ఎన్నిక ఏకగ్రీవం !



**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి 4:** ఖమ్మం మహాజన సంఘం ఎన్నికలకు మంగళవారం నామినేషన్ల ప్రక్రియ స్వర్ణ భారతి కమ్మ వారి కల్యాణ మండపంలో జరిగింది. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సాగింది. సంఘ పెద్దల ఆధ్వర్యంలో నియమించబడిన కమ్మ మహా జన సంఘం కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు గత వారం రోజులుగా సంఘ సభ్యులతో మాట్లాడి కార్యావర్గాన్ని ఏకగ్రీవం చేసేందుకు ప్రయత్నించారు. నామినేషన్ లు వేసిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రెసిడెంట్ గా కొల్లు రఘు సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి కర్ణాటి రమాదేవి, జనరల్ సెక్రెటరీగా చావా రాము, జాయింట్ సెక్రెటరీగా వజ్జా శ్రీనివాసరావు, ట్రెజరర్ గా శ్రీమతి తుళ్లూరి నిర్మల, ఈసీ మెంబర్స్ గా తుమ్మలపల్లి నాగేశ్వరావు, మోత్కూరు సత్యం, శ్రీమతి మేదరమెట్ల స్వరూప రాణి, నంబూరి ప్రసాద్, డాక్టర్ పోతినేని భూమేశ్వర్, నల్లమల ఆనంద్, కోలేటి నవీన్, కోఆప్షన్ మెంబర్స్ గా తాళ్లూరి మురళి కృష్ణ, బండి రవికుమార్ నామినేషన్ల కార్యక్రమానికి సంఘం ప్రాథమిక సభ్యులు భారీగా హాజరు అయ్యారు. కేవలం ఒక సెట్ నామినేషన్ మాత్రమే పడటంతో ఈ ఎన్నిక ఏకగ్రీవం అయినట్లే. ఎన్నికల అధికారిగా ప్రముఖ న్యాయవాది నల్లమల నవీన్ చైతన్య, సహాయ ఎన్నికల అధికారిగా మాజీ ఎంఆర్వో ఎం సుబ్బయ్య వ్యవహరించారు.

# గన్ లైసెన్స్ కోసం సేవాలాల్ శ్రీను ఆడుతున్న ఒక డ్రామా..?

**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** సేవాలాల్ శీను అలియాస్ సభావత్ శ్రీనివాస్ నాయక్ తన గన్ లైసెన్స్ కోసం హత్యాయత్నం కథను చిత్రీకరిస్తున్నారు తప్పా ఇందులో ఏ మాత్రం నిజం లేదని, డ్రైవర్ గా నన్ను, నా స్నేహితుడైన మోతిలాల్ను పావులుగా వాడుకొని సీఐ జములప్పను, రియల్ ఎస్టేట్ వ్యాపారి మహేందర్‌ను బద్నాం చేయడానికి చేస్తున్న కుట్రకోణం అని సేవలాల్ శ్రీను డ్రైవర్ గా పనిచేస్తున్న కృష్ణ, అతని స్నేహితుడు మోతిలాల్ మీడియా ముందు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. మంగళవారం ఈ మేరకు ఓ హెూటల్లో జరిగిన మీడియా సమావేశంలో సేవలాల్ శ్రీను తన గన్ లైసెన్స్ కోసం పోలీసులను మభ్యపెట్టడానికి ఆడుతున్న నాటకాంగా వారు అనుమానించారు. తన పేరు కృష్ణ అని, రెండు లక్షల రూపాయలు అడ్వాన్సా ఇస్తానంటే రెండు నెలల క్రితం సేవలాల్ శ్రీను వద్ద డ్రైవర్గా చేరానని తెలిపారు. గతంలో కూడా ఇతని వద్ద డ్రైవర్ గా పని చేశానని, ఇప్పటికీ జీతం సక్రమంగా ఇవ్వడం లేదని, ఇస్తానన్న రెండు లక్షల రూపాయలు కూడా ఇవ్వలేదని వివరించారు. తాను కార్ డ్రైవింగ్ సీట్లు కూర్చోగానే సేవలాల్ శ్రీను తన ఫోన్ లాక్కుంటారని పేర్కొన్నారు. మొబైల్స్ ఆపరేటింగ్ లో ఎక్స్పర్ట్ సేవాలాల్ శ్రీను అని, డాటా మొత్తం తీసుకుంటాడని, మొబైల్ ను ఏం ఏం చేస్తాడో తనకు తెలియదన్నారు. మోతిలాల్ అనే వ్యక్తి తన క్లాస్మేట్ అని, మోతిలాలు నీకు ఎలాగా పరిచయం కదా గన్లైన్ సెన్స్ కోసం మోతిలాల్ కు లొకేషన్ షేర్ చెయ్యి అని, మోతిలాల్ మహేందర్ వారితో చేతులు కలిపి తనపై హత్యకు మరోసారి ప్రయత్నం చేస్తున్నారని కేసు పెట్టవచ్చని చెప్పారని, ఇలాంటి విషయాల్లో నేను జోక్యం చేసుకోలేను, నీ వద్ద డ్యూటీ కూడా చేయలేనని తేల్చి చెప్పినట్లు వెల్లడించారు. అయితే మర్నాడు తాను శ్రీను వద్దకు రాగానే నువ్వు మోతిలాల్ కు లొకేషన్ పంపావు, లొకేషన్ నీ ఫోన్ నుండి వెళ్ళింది.. నన్ను హత్య చేయడానికి మీరందరూ కుట్ర చేస్తున్నారు

## తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరించిన బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న



**పాల్వంచ ఫిబ్రవరి 4 నవభూమి ప్రతినిధి:** మణుగూరు లోని బీటీపీఎస్ లో మంగళవారం కర్మాగార చీఫ్ ఇంజనీర్ బి బిచ్చన్న తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నూతన డైరీ, క్యాలెండర్ల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్మాగారంలో అధిక విద్యుత్ ఉత్పత్తికి ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. వృత్తిపర మైన నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ సాంకేతిక సమస్యలను అధిగమించాలని సూచించారు. ఇంజనీర్ల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ అంకితభావంతో పని చేస్తుందని కితాబు ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న సూపరిడెంట్ ఇంజనీర్లు డబ్ల్యూ రమేష్ బాబు, టి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ జెన్కోలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం కోసం తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నిస్వార్ధంగా పోరాటం చేయడం చేస్తుందని అంటూ.. ఈ అసోసియేషన్, ఉద్యోగ జేఏసీ కృషి వల్లే రామగుండం థర్మల్ స్టేషన్ ను జెనకో ఆధ్వర్యంలో నిర్మించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ బీటీపీఎస్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ శ్రీనివాస్ రెడ్డి, జెన్కో కార్యదర్శి బి రవి ప్రసాద్, టిఎస్ఈఏఈఏ బ్రాంచ్ కార్యదర్శి రవితేజ, నాయకులు రాము, వెంకటేషన్, మహేష్, నరేష్, సాయిరామ్, రషీద్ అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎస్ జిల్లా కన్వీనర్‌గా 2వసారి ఎంపికైన వర్ధ బోయిన బాబు



**ఏనుకూరు, నవభూమి, ఫిబ్రవరి 4:** తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ గా వర్ధ బోయిన బాబు రెండోసారి ఎంపికైనారు. ఖమ్మంలో మంగళవారం జరిగిన ఆ పార్టీ ప్లీనరీ సమావేశంలో వద్దబోయిన బాబును జిల్లా కన్వీనర్ గా ఎన్నుకున్నట్టు తెలిపారు. తనను కన్వీనర్ గా ఎంపిక చేసిన తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం తోపాటు నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై జిల్లా బాధ్యతలు రెండోసారి అప్పగించినందుకు బాధ్యతాయుతంగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున పంచాయతీలకి వార్డు సభ్యులకు ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాల్లో అన్నింటికీ పోటీ చేస్తామని తెలిపారు. పార్టీ నెంబర్ ఎంత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అధిష్టానానికి తెలిపారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా,ఫిబ్రవరి4,(నవభూమి న్యూస్):** మీర్పేట్ హెచ్.బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం బ్రహ్మోత్సవాలలో భాగంగా వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో పట్టు వస్త్రాలు సమర్పించిన స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## తుమ్మల యుగంధర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

### వినూత్న రీతిలో అభిమానాన్ని చాటుకున్న ఓ రైతు 'కాకాని'




**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 4:** రాష్ట్ర యువజన నాయకుడు, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్‌కు మంగళవారం పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమ్మం జిల్లాలోనే కరువు ప్రాంతంగా పేరొందిన తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాలలో భక్తారామదాసు ప్రాజెక్టు ద్వారా నీటిని పారించి సస్యశ్యామలం తుమ్మల నాగేశ్వరరావు కృతకృత్యులయ్యారు. ఆయన కృషి వల్ల ఆయా మండలాలలో నెర్రెలు వారిన భూములన్నీ సాగులోకొచ్చి విరివిగా పంటలు పండడంతో రైతులు ఆనందంలో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెంపుల గ్రామానికి చెందిన కాకాని యశ్వంత్(బాబి) అనే రైతు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదినం సందర్భంగా వినూత్న రీతిలో అభిమానాన్ని చాటుకున్నాడు. వరి పొలం మధ్యలో వరి నారు కట్టలతో 'హ్యాపీ బర్త్ డే యుగంధరన్న' అంటూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయడం 'కాకాని'కే చెల్లింది.

## ఘనంగా తుమ్మల యుగంధర్ పుట్టినరోజు వేడుకలు







**దమ్మపేట ఫిబ్రవరి 4 నవభూమి:** రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ మంగళవారం పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు కార్యకర్తలు ఆయన నివాసం దమ్మపేట మండలం గండుగులపల్లిలో ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛములు అందజేసి అనంతరం కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో పైడి సాయికుమార్, ప్రభాకర్, ఎర్రవసంతారావు అచ్యుతరావు, దొడ్డ ప్రసాద్, కాసాని నాగప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ కార్మికుల పొట్ట కొడితే చూస్తూ ఊరుకోం

### సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్




**కొత్తగూడెం ఫిబ్రవరి 4 నవభూమి ప్రతినిధి:** జీతాలు తగ్గిస్తూ అధికారులు తీసుకున్న నిర్ణయం వెనక్కు తీసుకోవాలని, పంచాయతీ కార్మికుల పోరాటానికి సీఐటీయూ సంపూర్ణ మద్దతు తెలిపింది. సీఐటీయూ, కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా ప్రతి నెల 12,500 రూపాయలు ఫిక్స్ వేతనం ఇస్తున్నారని, అయిన కూడా రోజంతా కష్ట పడి పనిచేస్తూ, గ్రామాలన్నీ శుభ్రత గా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ , గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్న కార్మికులకు చాలి చాలని వేతనాలు సరిపోక జీవితాలను వెళ్లదీస్తున్న వారికి అధికారులు అండగా ఉండకుండా గత నెల నుండి పాలకవర్గం లేదు అనే తప్పుడు నిర్ణయాలతో జీతాలు తగ్గిస్తూ అధికారులు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అన్నారు. లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో ఉన్న ఆరు పంచాయితీ ల కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించి , సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. మద్దతు తెలిపిన వారిలో సీఐటీయూ నాయకులు లిక్కి బాలరాజు, భూక్యా రమేష్ ఉన్నారు. ఈ సందర్భంగా భూక్యా రమేష్ మాట్లాడుతూ కార్మికుల సమ్మె కు మద్దతు సంపూర్ణంగా ఉంటుందని, దశల వారీగా ఉద్యమాలు చేస్తున్నామని తెలిపారు. అధికారులు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని అన్నారు. చాలి చాలని వేతనాలు అమలు చేస్త ప్రతిఘటన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు

## మర్కోడులో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**ఆళ్లపల్లి ఫిబ్రవరి 4 నవభూమి:** బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాలతో ఆళ్ళపల్లి మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అల్లపల్లి మండల మాజీ జడ్పిటిసి కొమరం హనుమంతరావు మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి ఆళ్లపల్లి మండల అధ్యక్షులు పాయం నరసింహారావు హాజరై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాలను ప్రజల్లో రానున్న పంచాయితీ ఎన్నికల్లో రైతు భరోసా రైతు ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు వికలాంగుల పెన్షన్లు వితంతువుల పెన్షన్లు గ్యాస్ సబ్సిడీ పేరిట మోసం చేస్తున్నదని ప్రజల్లో రానున్న పంచాయతీ ఎన్నికల్లో 12 స్థానాలకు 12 పంచాయతీ స్థానాలను కైవసం చేసుకుని ప్రజల తరఫున కొట్లాడే అవసరం ఎంతైనా ఉందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండి ఖాయం, కోపరేటివ్ చైర్మన్ గొగ్గేల రామయ్య, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు వేమూరి రాంబాబు, సీనియర్ నాయకులు యసారపు బాబు, తాళ్లపల్లి సాయన్న, వేమూరి సత్యనారాయణ, పూణెం నరసింహారావు, మాజీ సర్పంచ్ కొమరం శంకర్ బాబు, కొమరం నరసింహారావు, పాయం వెంకటనారాయణ, గొగ్గేల ప్రేమకల, సమ్మయ్య, నరేష్, సమ్మయ్య, రవి, నరసింహారావు, రాంబాబు, సతీష్, అంజయ్య, సందీప్, బాబు తదితరులు పాల్గొన్నారు

## సేవాలాల్ శ్రీనివాస్ నాయక్ చెప్పే మాటలన్నీ అబద్ధాలు..!

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** సేవాలాల్ శీను అలియాస్ సభావత్ శ్రీనివాస్ నాయక్ చెప్పే మాటలన్నీ మాయమాటలు పచ్చి అబద్దాలని, తన గన్ లైసెన్స్ కోసం హత్యాయత్నం కథను చిత్రీకరిస్తున్నారు

# చీఫ్ ఇంజనీర్‌ను కలిసిన కేటీపీఎస్ మైనారిటీ నాయకులు



**పాల్వంచ ఫిబ్రవరి 4 నవభూమి ప్రతినిధి:** ఇటీవలే కేటీపీఎస్ ఏడవ దశ ఇంచార్జ్ చీఫ్ ఇంజనీర్ గా బాధ్యతలు చేపట్టిన సిఇటిడి చీఫ్ ఇంజనీర్ కె శ్రీనివాస్ బాబు ను మంగళవారం కె టిపిఎస్ కు చెందిన ముస్లిం మైనారిటీ ఉద్యోగ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇ సందర్భంగా సిఈ శ్రీనివాస్ బాబు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ మైనార్టీ నాయకులు ఎస్ డి యాకుబ్ (జన్కో సెక్రటరీ), ఎస్ కె మన్సూర్ ( రీజినల్ ప్రెసిడెంట్) ఎండీ అమీన్ ( రీజినల్ సెక్రటరీ) ఎస్ కె సాయ్యేద్ (వైస్ ప్రెసిడెంట్) సాయ్యేద్ (వర్కింగ్ ప్రెసిడెంట్) ఎండీ హామీద, ఎస్ డి రషీద బాను, బాబా, యూసఫ్, ఆసిఫ్, యాకుబ్మియా, బాబా, సాదిక్, ఎస్ కె బాబా, ఎండీ ఖాధీర్, ఎండీ జానీ, ఎండీ ఖాజామోహినూద్దీన్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గొంగడి త్రిషకి శుభాకాంక్షలు తెలిపిన బుడగం శ్రీనివాస్

## హైదరాబాద్‌లో స్వయంగా కలిసి అభినందనలు త్రిష తండ్రి రామిరెడ్డిని ప్రత్యేకంగా కొనియాడిన టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్



**భద్రాచలం ఫిబ్రవరి 4 నవభూమి ప్రతినిధి:** మలేషియా లో జరిగిన మహిళ అండర్ 19 క్రికెట్ వరల్డ్ కప్ లో భారత్ ఘన విజయం సాధించడంలో ముఖ్య భూమిక పోషించి ఆల్రౌండర్ షో తో అధరగొట్టిన తెలుగు తేజం యువ క్రీడాకారిణి భద్రాచలం పట్టణానికి చెంధిన గొంగడి త్రిషను మరియు ఆమె తండ్రి రామిరెడ్డి ని హైదరాబాద్ లో స్వయంగ కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్..ఈ సంధర్భంగా తాను ఇంత పిన్న వయసులోనే భద్రాచలం గర్వించే విధంగా ఉన్నత స్థాయికి చేరుకోవడం లో ప్రత్యేక చోరవ శ్రద్ధ వహించిన తన తండ్రి రామిరెడ్డిని ప్రత్యేకభినందనలతో కొనియాడారు. ఇదే విధమైన ఆటతీరుతో భారత మహిళా మెయిన్ టీం లో కూడా చోటు సంపాదించి, మరెన్నో విజయాలు దేశానికి అందించాలని బుడగం శ్రీనివాస్ అకాంక్షించారు

# ఘనంగా మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

## కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఉపసర్పంచ్ అల్లే శ్రీనివాస్

**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సీ. లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు సక్సెస్ అయ్యాయని, అందుకు సహకరించిన పెద్దలకు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాజాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లే శ్రీనివాస్ తెలిపారు. గతంలో కంటే అధికంగా పార్టీ శ్రేణులు, లక్ష్మారెడ్డి అభిమానులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారని తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి, గ్రామాల నుంచి టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాలను జయప్రదం చేయడం జరిగిందన్నారు. ప్రజల శ్రేయస్సు కోరే లక్ష్మారెడ్డి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి అల్లే శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శాస్త్రి మృతి, పలువురి సంతాపం



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 3:** జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అర్చకులు కురవి సుబ్రహ్మణ్య శాస్త్రి(52) మంగళవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు. ఉదయం నాలుగు గంటలకే నిద్రలేచి ఆలయానికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా గుండెపోటు రావడంతో ఒక్కసారిగా కుప్పకూలి పోయారు. గత 20 సంవత్సరముల నుండి జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో జరిగే స్వామి వారి నిత్య కళ్యాణములు, స్వామివారి ఉత్సవాలు తదితర కార్యక్రమాలను సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించేవారు.దేవాదాయశాఖ నుండి 20 వేల రూపాయలు దహన ఖర్చులకు ఈవో కొత్తూరు జగన్ మోహన్ రావు, సిబ్బంది సుబ్రమణ్య శాస్త్రి కుటుంబ సభ్యులకు అందించారు.ఆయనకు భార్య,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఎంతో దైవచింతనతో నిత్యం స్వామివారి సేవలు చేస్తూ పలువురికి ఆదర్శంగా ఉండేవారని కొనియాడారు.ఆయన మృతి బాధాకరమని అన్నారు.మృతి వార్త తెలియగానే జమలాపురం గ్రామస్తులు, మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి, ఆలయ ధర్మకర్త ఉప్పల శ్రీరామ చంద్రమూర్తి, ప్రధానార్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,అర్చకులు మురళీమోహన శర్మ, వెంకటరమణ,రాజీవ్ శర్మ,రామకృష్ణ శాస్త్రి, రఘు రామకృష్ణ శాస్త్రి, సూపరిన్టెంటెడ్ విజయ కుమారి, సోమయ్య, కృష్ణ ప్రసాద్, వెంకటేశ్వరరావు, శ్రీనివాస రెడ్డి,సాయి, వంశి, మస్తాన్, శోభనాద్రి, సుదర్శన్ తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళు లు అర్పించారు.

# జమలాపురంలో ఘనంగా మూల్పూరి జన్మదిన వేడుకలు

**ఎర్రుపాలెం, నవభూమి, ఫిబ్రవరి 3:** మండల పరిధిలో జమలాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షుడు మూల్పూరి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను గ్రామంలోని యువకులు ఘనంగా నిర్వహించారు.ఎస్టీ కాలనీలో భుక్యా బాలాజీ,వెంకీ,వెంకన్న ఆధ్వర్యంలో యువకులు డిజేలు ఏర్పాటు చేసి టపాసులు కాల్చి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించరు.అదే విధంగా ఎస్సీ కాలనీలో దేశపోగు నాని, గద్దలసత్యనారాయణ,జకరయ్య,ప్రభాకర్, రమేష్,రాబర్ట్,యేసుల ఆధ్వర్యంలో డిజెలు ఏర్పాటుచేసి కేక్ కట్ చేసి టపాసులు పేల్చి జన్మదిన కార్యక్రమం నిర్వహించారు.పాతూరు బొడ్డురాయి సెంటర్లో మూడు తులసి, గోవిందరావు, కేశవరావు,నూజండ్ల సత్యనారాయణ, నారాయణరావు ,శివన్నారాయణ ల ఆధ్వర్యంలో డీజే ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి టపాసులు పేల్చి అన్నదాన కార్య క్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమంలో,మూల్పూరి యువసేన సభ్యులు,డూండీ యువ సేన,కాంగ్రెస్ పార్టీ అభిమానులు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# తెలుగుదేశం తెలంగాణ పొలిట్ బ్యూరో సభ్యులు

## బక్కని నరసింహులును కలిసిన ఇల్లందు తెలుగుదేశం నాయకులు



**ఇల్లెందు టౌన్ ఫిబ్రవరి 4 నవభూమి ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి షాద్ నగర్ మాజీ ఏమ్మెల్యే బక్కని నర్సింహులు ను హైదరాబాద్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇల్లందు నియోజకవర్గం మాజీ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, సీనియర్ నాయకులు కారు నర్సన్న కలిశారు. ఈ సందర్భంగా ఇల్లందులో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని, సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంత చేసినందుకు అభినందించారు. అలాగే పార్టీ ని సంస్థాగతంగా నిర్మాణం చేయాలని, తెలుగుదేశం పార్టీ నూతనంగా తీసుకొచ్చిన క్లస్టర్ విధానాలపై కార్యకర్తలకు నాయకులకు అవగాహన కల్పించి పార్టీని గ్రామ స్థాయి నుండి పార్టీ క్లస్టర్ విధి విధానాల పత్రాన్ని అందించారు. నూతన విధానాలతో పార్టీ బలోపేతం చేయాలని వారికి సూచించారు. అలాగే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల పక్షాన పనిచేయాలని వారికి సూచించారు. పార్టీ కార్యక్రమాలలో కార్యకర్తలను భాగస్వామ్యం చేసి పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన కార్యక్రమలతో పార్టీని మరింత బలోపేతం చేస్తానని, నాపై ఉండే నమ్మకాన్ని నిలుపుకుంటున్నట్లు వారు ఆశాభావం వ్యక్తం చేశారు

# రాత్రి వేళలో రోడ్లపై తిరుగుతున్న పది మందిపై కేసు నమోదు

## నగరంలో విస్తృతంగా పోలీసు తనిఖీలు ఖమ్మం వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్



**ఖమ్మం (క్రైం), నవభూమి, ఫిబ్రవరి 4:** అర్ధరాత్రి సమయాల్లో రోడ్లపై వాహనాలతో తిరుగుతున్న 10 మంది యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. బహిరంగ మద్యపానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, బర్త్ డేల పేరుతో నడి రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించేవారిపై ప్రత్యేక దృష్టి సారించి సిటీ పోలీస్ యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అలాంటి వ్యక్తులకు జరిమానా, జైలు శిక్ష కూడా పడే అవకాశాలుఉన్నాయన్నారు. ప్రధానంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధిగా సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, సిటీ పోలీస్ యాక్ట్ ను ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు.

రాత్రివేళలో నిర్జన ప్రదేశాల్లో, వీధుల్లో సంచరించడం, వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఘర్షణలకు దిగడం, ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు

## మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలి: చంద్ర నరేంద్ర



**జూలురుపాడు, ఫిబ్రవరి 04 ( నవభూమి ప్రతినిధి)** మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని సి పి ఐ పార్టీ అనుబంధ తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. మంగళ వారం మండల పరిధిలోని పాపకొల్లు లో జరిగిన రైతు సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడచిన రెండేళ్లుగా చీడ,పీడలతో దెబ్బతిన్న మిర్చి రైతు ప్రస్తుత సంవత్సరం మిర్చి ధర దారుణంగా పడిపోవడంతో దిక్కుతోచని పరిస్థితులలో అన్నదాత ఆక్రోస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గతసంవత్సరం క్వింటాకు 21 వేల ధరపలకగా ప్రస్తుతం 14 వేలకు పడిపోయిందని బహిరంగ మార్కెట్లో వ్యాపారులు పదివేల నుంచి పన్నెండు వేలకు మించి కొనడం లేదని వెల్లడించారు.పెరిగిన విత్తనాలు,ఎరువులు,పురుగు మందుల ధరలతో తగ్గిన దిగుబడుల తో కనీస పెట్టుబడులు రాక ఆవేదన తో అసువులు తీసుకుంటున్నారని వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను ప్రభుత్వాలు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఊడల సుధాకర్,అప్పికట్ల శ్రీనివాసరావు,కొట్టే నరసింహరావు, బ్రహ్మారావు, సతీష్,వేణు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం ద్వారా భీమా నగదు అందించిన సొసైటీ చైర్మన్ అక్కిరెడ్డి



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 3:** ఎర్రుపాలె డిసిసిబి బ్రాంచ్ పరిధిలోని పెద్ద గోపవరం పిఏసిఎస్ సంఘం నందు రుణాలు పొంది ఇటీవల అనారోగ్యంతో ముగ్గురు సభ్యులు మృతి చెందారు. మృతి చెందిన సభ్యులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన భీమా నగదును వారి కుటుంబ సభ్యులకు మంగళవారం డిసిసిబి బ్యాంకులో జరిగిన కార్యక్రమంలో అందించారు.షేక్ బాబు మరణించగా వారి కుమారుడు బాజీకి,నంద్రు శ్యాంసుందర్ మృతి చెందగా ఆయన భార్య మాణిక్యకు,శీలం శ్రీనివాసరెడ్డి మృతిచెందగా భార్య లక్ష్మికి ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చొప్పున మొత్తం1 లక్ష 50వేల రూపాయలు వారి వారి కుటుంబ సభ్యులకుసంఘ అధ్యక్షుడు శీలం అక్కిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంకు మేనేజర్ దివ్య,డైరెక్టర్ వేమిరెడ్డి వెంకట రెడ్డి,సూపర్వైజర్ సుధాకర్,సిఈఓ వీరారెడ్డి,బ్యాంకు సిబ్బంది, పాల్గొన్నారు

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి, మాజీ మున్సిపల్ చైర్మన్







**జడ్చర్ల నవభూమి ప్రతినిధి:** దేవరకద్ర నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు ఆలా వెంకటేశ్వర్ రెడ్డి వారి సతీమణి ఆలా మంజుల కుమార్తె ప్రీతి రెడ్డి నిశ్చితార్థం వేడుకల్లో మాజీ మంత్రి వర్యులు, మహబూబ్ నగర్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ చర్లకొల్ల లక్ష్మారెడ్డి, జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. తదితరులు ఉన్నారు.

## మొగిలి పాపిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో తుమ్మల యుగంధర్ బర్త్ డే వేడుకలు

**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి 4:** ఖమ్మంనగరం ఇల్లెందు రోడ్ లోని మొగిలి పాపిరెడ్డి ఫంక్షన్ హాల్ లో తుమ్మల నాగేశ్వర్ రావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. యుగంధర్ జన్మదినం సందర్భంగా ఖమ్మం నగరంలో అభిమానులు రక్తదాన శిబిరాలు, హెల్త్ క్యాంపులు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇతర ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.















## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి: సీఐ



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 4:** సైబర్ నేరలపై ప్రజలు అప్రమత్తం గా ఉండాలని గార్ల -బయ్యారం సిఐ రవి నాయక్ కోరారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రాం నాథ్ కేకన్ ఆదేశాల మేరకు మంగళవారం గార్ల మండలం పూమ్యా తండాలో నిర్వహించిన పోలీస్ జాగృతి కళాబృందం సభ్యులు ప్రదర్శించిన పలు కళా ప్రదర్శనలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, డయల్100, బాల్య వివాహాలు, సీసీ కెమేరాలు, గుట్కా,గంజాయి, డ్రగ్స్ వల్ల యువకులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని,మూడ నమ్మకాలను నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల ఎస్ ఐ షేక్ రియాజ్ పాషా, ఏ ఎస్ ఐ. నూరోద్దీన్, పోలీస్ కానిస్టేబుల్స్,కళాబృందం ఇంచార్జి సతీష్ కుమార్, తిరుపతి, పృథ్వి రాజ్, సుమన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అన్నపురెడ్డిపల్లిలో తుమ్మల యుగంధర్ పుట్టినరోజు వేడుకలు



**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 4 నవభూమి:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కారం శివ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, కో-ఆపరేటివ్, చేనేత టెక్స్టైల్స్ శాఖ మంత్రి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, డాక్టర్ తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లోజి నరసింమా, వనమా శ్రీను, పర్స రాంబాబు, కల్లోజీ ధర్మయ్యా, కంచర్ల రాఘవ, మహేష్, వెంకటాచారి, కోర్స నాగరాజు, దారావత్ బలరాం, తేజవత్ రంగా, తేజవత్ శివ, బొమ్మకంటి నరసింహారావు, దారావత్ బిక్షం, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు భూక్యా చేన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## గార్లలో ఘనంగా రథసప్తమి వేడుకలు



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 4:** తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార మండలి ఆధ్వర్యంలో మంగళవారం గార్ల విశ్వశాంతి విద్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార మండలి సభ్యుడు మాలోతు రాములు నాయక్ మాట్లాడుతూ సూర్య కిరణాలు మానవూలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ శాంతి విద్యాలయం కరస్పాండెంట్లు వడ్లమూడి దుర్గా ప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి, హెడ్మాస్టర్ పసుపు లేటి రమేష్, మహబూబాబాద్ జిల్లా ఫొగ్రాం అధికారి కృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు యోగాసనాలు వేయించి వాటి ప్రాముఖ్యత వివరించారు.